# అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం..

## -పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



అటవీశాఖ వాహనంలో అనంతగిరిలో పర్యటిస్తున్న మంత్రి, ఇతర అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ప్రభాతవార్త ః**

అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వికారాబాద్ జిల్లాకు మంత్రి చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్, అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హరిత హోటల్‌ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం తగ్గకుండా హరిత హోటల్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. ఇక్కడికి వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, టూరిస్ట్ లకు మంచి ఆహారం, అత్యాదునిక సౌకర్యాలు కల్పించాలని,యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్‌ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్‌ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక రంగాన్ని దృష్టిలో వికారాబాద్‌కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి ప్రకృతీ అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవర్‌కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టూరిజం ఈ డి ఉపేందర్ రెడ్డి, డిఇ హ నుమంత్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి అర్బన్, ఆగస్టు25, ప్రభాతవార్త:-**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (74) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ- 38, ఇతర శాఖలకు - 36, మొత్తం 74 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...**

**వికారాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త ః**



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యల ు కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఫిర్యాదుల ు పెండింగ్‌లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యల ను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**శామీర్‌పేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



మురారిపల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్స్‌ను సందర్శించి పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, తదితరుల దృశ్యం

మురారిపల్లిలోని డబుల్‌బెడ్ రూమ్స్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి పరిశీలించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని మురారిపల్లిలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్స్‌ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూమ్స్ వద్ద మౌళికసదుపాయాలు, వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డబుల్‌బెడ్‌రూమ్స్‌కు సరిపడ నీటి వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మిషన్‌భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫారెస్ట్ అనుమతులతో కొంత జాప్యం జరుగుతున్నందున పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులుతో సంప్రదించి సత్వరమే పరిష్కరించాలని అటవీ, మిషన్‌భగీరథ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించగ ప్రహరీగోడ నిర్మించాలని కోరగా ప్రతిపాదనలు పంపాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. విద్యుత్‌తో పాటు మరేమైనా సమస్యలు ఉన్నాయా అని మిగిలి ఉంటే అట్టి పనులు పూర్తి చేయాలని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆ తరువాత రాంపల్లిలోని డబుల్‌బెడ రూమ్స్‌ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, అటవీశాఖ, విద్యుత్‌శాఖ, ఆర్‌అండ్‌బి, మిషన్‌భగీరథ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# రాయితీ పై ట్రాక్టర్ పనిముట్లు

**మాడ్గుల,ఆగష్టు25,ప్రభాతవార్త:-**

రాయితీ పై ట్రాక్టర్ సంబందిచ వ్యవసాయ పనిముట్లు కోసం మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని అరుణకమారి ఒక ప్రకటణ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 సన్న చిన్న కారు ఎస్సీ,ఎస్టీ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణపై ఉపమిషన్ పథకం ద్వారా 40నుండి50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు.బ్యాటరీ స్ప్రేయర్లు 190,తైవాన్ స్ప్రేయర్లు 30,రోట వెటర్లు 10,ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు (కల్టివేటర్, డిస్క్ హారో, ఎంబీ ప్లవ్, కేజీవీల్ లు) 12సీడ్ కమ్ ఫెర్టిలజార్ డ్రిల్ల్ 2,బుష్ కట్టర్ 03,పవర్ టిల్లర్ 01,పవర్ వీడర్ 01,స్ట్రా బేలర్ 04,మేజ్ షెల్లర్ 01.ఈ రాయితీని పొందేందుకు ఎస్సీ,ఎస్టీ రైతులకు 50 సబ్సిడీ మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ లభిస్తుంది. దరఖాస్తుదారుని పేరు మీద భూమి నమోదై ఉండాలి. భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సీ ( ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈ నెల 30 వ తేదీ లోపల చేసుకోవాలి తెలిపారు.

# సమస్యల వలయంలో గోపాల్‌పూర్



పాఠశాల ముందర వేసిన దుంగలు, చెత్తచెదారం



ప్రధాన రొడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్తచెదారం

- -ఆరు నెలలుగా బల్బులు వేయని వైనం
- -ఎక్కడ వేసిన చెత్త అక్కడే
- -నిరుపయోగంగా పంచాయతీ ట్రాక్టర్
- -అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించని వైనం
- -పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి

**పెద్దేముల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** దేశానికి పల్లెలు పట్టు కొమ్మలు అనే సామేత మాత్రమే వర్తిస్తుందని, కాని అభివృద్ధిలో మాత్రము కాదని కొన్ని గ్రామాలు నిరూపిస్తున్నాయి. అందుకు ఉదహరణగా పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామం. గోపాల్‌పూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా బల్బులు వేయకపోవడంతో అంధకారం నెలకొందని గ్రామస్థులు చెబుతున్నారు. బల్బులు లేకపోవడంతో చిమ్మచీకట్లో బయటకు వెళ్ళాలంటే విషపురుగుల వల్ల వెళ్ళలేకపోతున్నామని భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. గోపాల్‌పూర్ గ్రామం అంధకారంలో కొట్టు మిట్లాడుతున్న పట్టించుకునేనాథుడేలేరని ఏకరువు పెడుతున్నారు. మురుగు కాలువల నుంచితీసిన చెత్తచెదారం సీసీ రోడ్డుపై వేసి వదిలేసారు. దీంతో ముక్కుపుటాలదిలేరా దుర్వాసన వస్తుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అంతేగాకుండా అక్కడక్కడ మురుగునీరు సీసీ రోడ్డుపైకి రావడంతో ఈగలు, దోమలు స్వైరవీహరం చేస్తున్నాయని అంటున్నారు. ఫలితంగా వివిధ రకాల రోగాల బారిన పడుతున్నా మని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షం పడిందంటే చాలు రోతరోతగా ఉంటు మరింత కంపుకొడుతోందని వాపోతున్నారు. చెత్తచెదారం శుభ్రము చేయడానికి పంచాయతీట్రాక్టర్ ఉన్న అది నిరుపయోగంగా మారిందని పలువురు చెబుతున్నారు. గోపాల్‌పూర్ ప్రధాన రొడ్డు పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల ముందరే చెత్తవేస్తున్నారంటేపరిస్థితిని అర్థం చేసుకోవచ్చని ఆరోపిస్తున్నారు. పాఠశాల ముందర చెత్తచెదారంతో పాటు నరికేసిన చెట్ల కొమ్మలు, దుంగలు వేయడంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. పచ్చదనం పరిశుభ్రత అంటే పాఠశాల ముందర చెత్తచెదారం వేయడమా, చెట్లు నరికేయడమా అంటు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడంలేదని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉంటే పంచాయతీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకుసంబందించిన బిల్లులను గత నెల జులై 31న జిపి ఖాతాలో జమ చేసినట్లు తెలిసింది. అయితే ఈ నిధులను సంబందిత కాంట్రాక్టరుకు చెల్లించకుండా సంబందిత అధికారులు తాత్సారం ప్రదర్శిసున్నారు. సాక్షాత్తు డివిజన్ స్థాయి అధికారులు బిల్లులు జమ చేసినట్లు చెప్పినప్పటికి, గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టరుకు ఇప్పటివరకు చెల్లించకపోవడం గమనార్హం.ఇట్టి విషయాన్ని పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరేందుకు నాలుగు సార్లు ఫోన్ చేసినప్పటికి ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# డబుల్ బెడ్‌రూమ్స్‌లో సమస్యలు పరిష్కరించాలి

- -మిగిలి ఉన్న ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి
- -ప్రభుత్వం ఇవ్వకుంటే సిపిఎం ఆధ్వర్యంలో త్వరలో కార్యచరణ..
- -మేడ్చల్ కలెక్టరేట్ వద్ద జరిగిన సిపిఎం భారీ ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ప్రభాతవార్త**





.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పాలడుగు భాస్కర్,రాష్ట్ర నాయకురాలు రమ, జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం, పలువురు నాయకులు,కార్యకర్తల దృశ్యం

డబుల్‌బెడ్‌రూమ్స్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, వాటిలో మిగిలి ఉన్న ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని, స్పందించకుంటే మాత్రం సిపిఎం ఆధ్వర్యంలో ఆ ఇండ్లలోకి వెళ్లటానికి కార్యచరణకు దిగుతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేస్తుందన్న ఆశలో ఉండి పోతున్నారని ఇక ఆ విషయం మాట్లాడకపోవటం దారుణమన్నారు. డబుల్‌బెబ్‌రూమ్స్ వర్షం వస్తే నీరు కారుతూ లీకేజీలు అవుతున్నట్లు, నాణ్యత లేకుండ బిల్డింగ్‌లు నిర్మించారని, పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలు లబ్దిదారులు వీటిలో ఉండేదని ఎలా అని, సమస్యలతో సతమతమవుతున్నామని ఆవేదనలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే డబుల్‌బెడ్రూమ్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వాటిలో కనీస సౌకర్యాలు తీర్చాలని, మిగిలి ఉన్న ఇండ్లను పేదలకు ఇవ్వాలని లేకుంటే సిపిఎం పార్టీ తాళాలు పగుల గొట్టే కార్యచరణకు దిగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవటానికి బడ్జెట్ కేటాయించి ప్రజలను ఆదుకోవాలన్నారు. మహిళలకు 2,500రూపాయలు, ఉచిత గ్యాస్, నిరుద్యోగ భృతి, పెంచి ఫెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని, 15రోజుల్లో స్పందించకుంటే భవిషత్ కార్యాచరణ ప్రకటిస్తామని పాలడుగు భాస్కర్ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ మాట్లాడుతూ జిల్లాలో సమస్యలు తెలుసుకోవటానికి సిపిఎం ఆధ్వర్యంలో సర్వేలు చేస్తే అన్ని సమస్యలే వెలుగులోకి వచ్చినట్లు, పేదలకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూమ్స్ వద్ద సౌకర్యాలు కల్పించకపోతే ప్రభుత్వం, అధికారులు ఏమి చేస్తున్నట్లు అని ఆమె ప్రశ్నించారు. జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లటం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో ఖాళీగ ఉన్న వాటిని వెంటనే అర్హులైన వారికి ఇవ్వాలని, జిల్లాకు చెందిన స్థానికులకు 10శాతం కేటాయించాలని జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని సిపిఎం పార్టీ నాయకుల బృందం కలిసి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎ.అశోక్, ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, ఎం.నరేశ్, లింగస్వామి, లక్ష్మణ్, ఎం.శంకర్, వెంకన్న, సిపిఎంనాయకులు గణేశ్, నర్సింగ్‌రావు, ఎం.కిష్టప్ప, ఆంజనేయులు, మంగ, మహిళలు, ప్రజా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల నిరీక్షణ

## -టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు



యూరియా కోసం బారులు తీరిన రైతులు

**షాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

అదనులో పంటకు ఎరువులు వేయాలని రైతు అరిగోస పడుతున్నాడు. గంటల తరబడి, లైన్లో నిలబడినా దొరుకుతాయో లేదో నన్న ఆత్రుతతో ఉదయం 8 గంటలనుండి షాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు సోమవారం బారుల తీరి నిలబడ్డారు. వృద్ధులు, మహిళా రైతులు సైతం గంటల తరబడి వేచి ఉండడం, నీరసం వచ్చి పడుకొని సైతం ఎరువుల కోసం వేచి చూచారు. పదిన్నర తర్వాత వ్యవసాయ అధికారులు వచ్చి రైతులకు టోకెన్లు పంపిణీ చేశారు. అందులో కొందరు రైతులకు యూరియా టోకెన్ అంద లేదు. ప్రతిరోజు షాబాద్ మండలానికి అవసరమయ్యే యూరియా అందుబాటులోకి వస్తుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు హామీ ఇస్తున్నారు. అయినా ప్రతిరోజు రైతులకు అవస్థలు తప్పడం లేదు.

**మర్పల్లి మండల కేంద్రంలో...**

**మర్పల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త:**



యూరియా కోసం ధర్నాకు దిగిన రైతులు

మర్పల్లి మండల కేంద్రంలో సోమవారం యూరియా ఇవ్వడం లేదని యూరియా సరఫరా అధికారులు రాలేదని విసుగు చేందిన వివిద గ్రామాల రైతులు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు రోడ్‌పై బైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు.యూరియా ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని యూరియా అదిక ధరలకు అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిం చారు.ఖాళీకడుపుతో ఉదయాన్నే మండల కేంద్రానికి వచ్చి గంటల తరబడి క్యూలో నిలబడి 11గంటలు కావస్తున్న అధికారులు యూరియా ఇవ్వడానికి రాలేదని వారు అన్నారు.

# కొత్తూరును మినీ ఇండియాగా మారుస్తాం : ఎమ్మెల్యే శంకర్

**కొత్తూరు ఆగస్టు 25,ప్రభాతవార్త :**



అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకాలు వచ్చినా వెనక్కి తగ్గం. ఎవరు అడ్డుకున్నా, నిర్మాణ పనులు పూర్తి చేసి తీరుతాం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృఢంగా తెలిపారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రహదారి పనులు, మోలిక వసతుల అభివృద్ధిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానికులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. కొత్తూరు వై జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడటంతో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలపై ఎమ్మెల్యే శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ మండలంలోని బండకుంట తండాలో 35 మంది మహిళలు తమ భర్తలను ప్రమాదాల్లో కోల్పోయిన దృశ్యాలు తనను కలచివేశాయని వెల్లడించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో తిమ్మాపూర్, జెపి దర్గా, మేకగూడ, కేశంపేట, బూర్గుల ప్రాంతాల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభమవుతాయి అని ప్రకటించారు.

**ఇందిరమ్మ ఇళ్లు - లక్షలాది కుటుంబాలకు సంతోషవార**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, ఇందులో భాగంగా కొత్తూరులో మొదటి విడత ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు చేరుకున్నాయి. త్వరలోనే ప్రథమ విడత గృహాల పంపిణీ జరుగనుంది అని శంకర్ వివరించారు.

**కొత్తూరు - మినీ ఇండియాగా**

కొత్తూరు మండలాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా మోలిక వసతులు, పరిశ్రమలు, రహదారుల అభివృద్ధి జరుగుతోందని ఆయన తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీ మాత్రమే కాదు, మొత్తం మండలాన్ని మినీ ఇండియాగా తీర్చిదిద్దుతాం. మల్టీ నేషనల్ కంపెనీలు ఇక్కడ స్థాపనకు వస్తున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సదుపాయాలు కల్పిస్తాం అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఇందిరమ్మ గృహాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఐదు నెలల కమీషన్ డబ్బులు చెల్లించాలి

**తహశీల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి**



కొడంగల్,అగష్టు 25ప్రభాతవార్త : రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏక్రపిల్ మాసం నుంచి ఆగష్టు వరకు ఐదు నెలల కమీషన్ డబ్బులు త్వరగా విడుదల చేయాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్దానిక తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కానుకుర్తి నర్సి రెడ్డి, పూరిశేఖర్, భాస్కర్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో 17,700 మంది రేషన్ డీలర్లు ఉన్నారని ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్,మే నెలల వారిగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం 2025 జూన్,జులై,ఆగష్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల చేయడం లేదన్నారు. ఏనెల ఆ నెలలో ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు రేషన్ డీలర్లుకు ఇచ్చే కమీషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రమాణాలు పెంచాలి

**-ఎంఈఓ హరిలాల్**



**బొంరాస్‌పేట్, ఆగష్టు 25, ప్రభాతవార్త** ః తరగతుల వారీగా విద్యా ప్రమాణాలు లేని విద్యార్థులకు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠశాల ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని మండల విద్యాధికారి హరిలాల్ వారిని ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలవుతున్న ఎస్ ఎల్ ఎన్, మధ్యాహ్న భోజన పథకంతో పాటు వివిధ కార్యక్రమాల ు,పాఠశాలకు సంభందించిన పలు రికార్డుల ు ఆయన నిశితంగా పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్, ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షా పత్రాల కరెక్షన్ జరిగిందా లేదా అని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు వెంకటరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎల్ ఎన్ విధానం అమలవుతున్న తరగతి గదిని పరిశీలించి విద్యార్థుల యొక్క అభ్యాసన స్థాయిని నేరుగ ఎం ఈ ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాల ు పెంచేందుకు పాఠశాల ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకార ంఆవశ్యకం

**- సిఐ శ్రీధర్ రెడ్డి**



**బొంరాస్‌పేట్, ఆగష్టు 25, ప్రభాతవార్త** ః శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజల సహకారం ఆవశ్యకమని సీఐ శ్రీధర్ రెడ్డి అన్నారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా సోమవారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాల వెంకటరమణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించు కుంటూ శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచి,సమాజం లో శాంతిని కాపాడటం లో శాంతి కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సీఐ కోరారు. మండపాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం నిఘా ఉంచాలని, ఎలక్ట్రిక్ వైరింగ్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దని, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే 100కు డ యల్ చేయాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ శాంతి సమావేశం లో ఆర్ఐ శిరీష వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కరెంటు తీగలు

**(నందిగామ ఆగస్టు 25 ప్రభాతవార్త)**

జనవాసాల మధ్య ఇళ్లపై విద్యుత్ తీగలు వేలాడుతూ ఏ నిమిషానికి ఏం జరుగుతుందోనని అనుక్షణం భయంగా బ్రతుకుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని నందిగామ మండల కేంద్రవాసులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటున్నారు. నందిగామ మండల కేంద్రంలోని 9వ వార్డులో ఇళ్లపై నుండి హై టెన్షన్ విద్యుత్ తీగలు వేలాడుతూ బయకంపితలను చేస్తున్నాయి. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇలాంటి సమస్యలపై అధికారులను అప్రమత్తం చేసి ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సవరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 9వ వార్డులో ఇళ్లపై ఉన్న మెయిన్ లైన్ క్రిందికి వాలిపోయి వర్షం, గాలి వచ్చినప్పుడు ఒకదానికొకటి తగులుతూ ఉండడంతో విద్యుత్ ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నదని కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల పైన కరెంటు తీగలు యమపాషాల్ల వేలాడుతున్నా విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారు అంటూ గ్రామసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన వారు స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భవనాలపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సవరించి ప్రమాదం నుండి కాపాడాలని కోరుతున్నారు.

# ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల పరిరక్షణకు పోరాటం

**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ జిల్లా కమిటీ చైర్మన్ రవిప్రకాశ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ జిల్లా కమిటీ పోరాటం చేస్తుందని, సెప్టెంబరు 1న విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా తెలంగాణ ఎంపాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రవిప్రకాశ్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ జిల్లా కమిటీ చైర్మన్ బి.రవిప్రకాశ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. సెంట్రల్ యూనియన్ పిలుపు మేరకు రానున్న సెప్టెంబరు 1న నిర్వహించే సిపిఎస్ విద్రోహదినంగ పాటించటానికి ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) ను పునరుద్దరించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించినట్లు చైర్మన్ రవిప్రకాశ్ తెలిపారు. ఉద్యోగుల భవిషత్‌ను చీకట్లోకి నెట్టిన సిపిఎస్ విధానం అన్యాయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సెప్టెంబరు 1న నిర్వహించే సిపిఎస్ విద్రోహ దినంను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మెనిఫేస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ రద్దు హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల దుస్తులు ధరించి ప్రతి ఉద్యోగి పాల్గొని నిరసనలు తెలుపాలని జిల్లా జెఎసి చైర్మన్ రవిప్రకాశ్ కోరారు. నల్ల షర్టులు,టీషర్టులు, మహిళలు నల్ల చీరెలు, నల్ల చుడీదారులు ధరించి పాల్గొనాలని ఆయన కోరారు. సిపిఎస్‌ను పూర్తిగ రద్దు చేసి ఒపిఎస్ విధానంను కొనసాగించే వరకు ఉద్యోగుల ఐక్యతో పోరాటం చేయటం జరుగుతుందన్నారు. ఆ తరువాత అదే రోజు ఇందిరాపార్కు వద్ద జరిగే విద్రోహ దినం నిరసన కార్యక్రమంలోనూ అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భరత్‌కుమార్, నాగరాజు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శిలు కార్తీక్, కిషోర్, కోశాధికారి లింగాల అక్షయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి చంద్రకాంత్ ,ప్రచారకార్యదర్శి ఉమాకాంత్, కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, ఆర్.కిరణ్, పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రవిప్రకాశ్,పాల్గొన్న జెఎసి నాయకుల దృశ్యం

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం



షాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మాట్లాడుతున్న బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

బీసీలకు బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృబ్ణీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య సత్యా గ్రహ దీక్ష కు మద్దతు షాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త: బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ లు సాధించడమే లక్ష్యంగా పోరాటం చేస్తున్నామని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సాధించడానికి ఆర్ కృష్ణయ్య హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా సోమవారం షాబాద్ మండల కేంద్రం నుండి బీసీ సేన నాయకులు 150 వాహనాల్లో అధిక సంఖ్యలో బయలుదేరారు. షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, షాబాద్, నాగర్ గూడలో జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయ్య, బీసీ సేన రాష్ట్ర నాయకులు నేరేట్ల మహేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ తదితరులతో కలిసి జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించాలనే లక్ష్యంతో సత్యాగ్రహ దీక్ష ను ఆర్ కృష్ణయ్య చేపట్టాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన ఉపాధ్యక్షుడు మేక వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జి సుధాకర్, షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి, ఉపాధ్యక్షులు వీరంపల్లి బాలరాజ్, యువజన విభాగం అధ్యక్షులు బండ అజయ్, బండ శివకుమార్, మాజీ సర్పంచ్లు బోకుల లింగం, శ్రీనివాస్ గౌడ్, కేసారం చెన్నయ్య,అప్పారెడ్డి గూడ మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్, నాయకులు దోసాడా విటల్, ఆనంద్, మహేందర్, ప్రభాకర్ చారి, మాధవాచారి, సతీష్ చారి, రాజు, వెంకటేష్, మాధవాచారి, రాజేందర్ గౌడ్, సుభాష్ చంద్ర, సుధా, శివకుమార్, గుడ్డ మల్లి, రాజు, అనిల్, స్వామి, వడ్ల రాఘవాచారి, గోపాల్, మల్లేష గౌడ్, కుమ్మరి శ్రీనివాస్, శ్రీశైలం, బాలాజీ, ఆనంద్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా :కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి ఆగస్టు 25, ప్రభాతవార్త:కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం నాడు తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా చేస్తానని ఆయన అన్నారు. ఇప్పటికే ఎన్నో గ్రామాలకు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు కొరకు అధికంగా నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రాంతం వాసి కావడంతో నియోజవర్గం అభివృద్ధికి అధిక నిధులు తెచ్చేందుకు అవకాశం కలిగిందని ఎన్నో ఏళ్లుగా మిగిలిపోయిన బ్రిడ్జి పనులు, అంతర్గత రోడ్లు ,బీటీ రోడ్లు నిర్మించేందుకు పెద్దల సహకారంతో నిధులు మంజూరయ్యాయి అన్నారు. చుక్కాపూర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి మంజూరైన 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడం అభినందనీయమని గ్రామంలో ఇప్పటికే 20 లక్షల రూపాయలుఅండర్ డ్రైనేజ్ కి మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 30 మందికి, ఇంకా కావాల్సి న అర్హత ఉన్న వారికి 30 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ, మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి, రఘు రాములు, రమేష్ యాదవ్ , ఎంపీడీవో శ్రీకాంత్, పంచాయతీరాజ్ డిప్యూటీ శ్రీనివాస్, ఏవో రేణుక చక్రవర్తిని తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



అంగన్వాడి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

## యూరియా బస్తాల పంపిణీ లో అవినీతిపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాత వార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో యూరియా బస్తాల పంపిన విషయం లో రైతులకు సకాలంలో ఎరువులు అందించడం లేదని్లు కు బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రవి గౌడ్ మాట్లాడుతూ యూరియా పంపిన విషయంలొ దళారులు మధ్యవర్తులు వ్యాపారస్తులు రాజకీయ ముసుకులో కొందరు వ్యక్తులు యూరియా కొరత సృష్టించి ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటూన్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. యూరియా డంప్ చేసి ఎక్కువ ధరకు 350 నుండి 400 రూపాయలు బ్లాక్ లో అమ్ముతున్నారనిరైతులు చెప్పులు క్యు లైన్ లో పెట్టి రోజుల తరబడి తినకుండా వారి పనులను వదులు కోని నష్ట పోతున్నారనీ ఆయన తెలిపారు.

కేంద్రం ప్రభుత్వం యూరియా పంపిన విషయంలొ రాష్ట్ర ప్రభుత్వం కి ఎంత వాటా రావాలో అంత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టి మండల అద్యక్షులు తిరుమణి రవి గౌడ్ జిల్లా నాయకులు పాండు ప్రసాద్ బక్కి కుమార్ నీలకంటీ పాండు అనిల్ బండియాదయ్య నాగరాజు ఠాగూర్ నాయక్ శివనాయక్ రమేష్ వెంకటేష్ వివిధ గ్రామాల రైతులుపాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

**,ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి**

**శామీర్‌పేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, క్రీడలు శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జీనియస్ గ్రామర్ హైస్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ జకముకల కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనారెడ్డిల ఇంటర్ స్పోర్ట్సు మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనమంతరెడ్డి ముఖ్య అథితిగా విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. దీనిలో ఎనిమిది స్కూల్స్ నుంచి విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పలు పాఠశాలల విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విజ్ఞాన్‌భారతి దాక్ష గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తూంకుంట కరస్పాండెంట్ గోనె హనుమంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించటానికి క్రీడా పోటీలు దోహదపడు తాయని అన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు జీనియస్ గ్రామర్ హైస్కూల్ వారు నిర్వహించటం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీనియస్ గ్రామర్ హైస్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ జకముకల కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనారెడ్డి, జిల్లా ట్రస్మా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, విజ్ఞాన్‌భారతి స్కూల్ జంగారెడ్డి, వివిధ పాఠశాలల పిఇటిలు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీస్ వ్యవస్థ పటిష్టతకు సిఎం రేవంత్ రెడ్డి నిరంతర కృషి



**బొంరాస్‌పేట్, ఆగష్టు 25, ప్రభాతవార్త** ః పోలీస్ వ్యవస్థ పటిష్ఠతకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతర కృషి చేస్తున్నాడని మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ ప ంల ు సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై బాల వెంకట రమణ తో కలిసి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత తో నిర్మాణ ప ంలు చేపట్టాలని సంభందిత కాంటాక్టర్ కు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థ ను అన్ని విధాలుగా పటిష్ఠం చేసేందుకు నిరంతర కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఇందులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు గండీడ్ నర్సి ంలు గౌడ్ ,రాంచంద్రారెడ్డి, వెంకట్ రాములు గౌడ్, దేశ్యా నాయక్, బలిజ మల్లేష్, నరసింహ నాయుడు ఉన్నారు.

## తహసిల్దార్ రాజేశ్వర్‌కు సన్మానం



**(నందిగామ ఆగస్టు 25 ప్రభాతవార్త)**నందిగామ మండల తహసిల్దార్ రాజేశ్వర్ కలెక్టరేట్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వచ్చిన మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది కొత్తగా వచ్చిన సైదులును పూల బొకే ఇచ్చి స్వాగతిస్తూ బదిలీపై వెళ్తున్న రాజేశ్వర్ ను సిబ్బంది పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ వేడుకల్లో. డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. ఫోటో రైట్

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి..! ఎమ్మెల్యేకు వినతి పత్రం



**(నందిగామ ఆగస్టు 25 ప్రభాతవార్త)**నిత్యం ఏదో ఒక రూపంలో ప్రమాదాలు జరిగి.. ప్రాణాలు పోతున్నాయని ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వద్ద 44 బైపాస్ జాతీయ రహదారిపై ముఖ్య కూడలి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నందిగామ మండలం సిడితాండ, తాటి గడ్డ తండా, రంగాపూర్, గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి హామీ ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, సిడితాండ మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, పాతలావత్ శ్రీను నాయక్, రూప్ సింగ్, జింకల జంగయ్య యాదవ్, కల్వకోలు శేఖర్ గౌడ్, రామకృష్ణ, మహిపాల్, శివయ్య, కల్వకోలు దర్శన్, తదితరులు ఉన్నారు.

## తహసీల్దారుగా కే రమేష్ బాధ్యతలు



**తలకొండవల్లి, ఆగన్టు 25 ,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల నూతన తహసిల్దార్ గా కే రమేష్ సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తాసిల్దార్ గా పని చేస్తున్న నాగార్జున ఏసిబి వలలో చికి కటకటాల పాలయ్యారు. దీంతో డీటీగా పనిచేస్తున్న సంతోష్ కి ఇంచార్జ దీంతో డీటీగా పనిచేస్తున్న సంతోష్ ఇంచార్జ్‌గా నిర్వర్తించారు. సోమవారం కొందుర్గు మండలంలో పనిచేస్తున్న కే రమేష్ బదిలీపై తలకొండపల్లి తాసిల్దారుగా వచ్చి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ ఆర్ఐలు, సిబ్బంది తదితరులున్నారు .

## లబ్ధిదారులకు ముఖచిత్రం ద్వారా పింఛన్ల పంపిణీ

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**



బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లకు సెల్ ఫోన్‌లు అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, ఆగష్టు 25, ప్రభాతవార్త :** జిల్లాలో ఉండే పెన్షన్ దారులకు ముఖ చిత్రం ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం సమీకృత కార్యాలయాల సముదాయం లో సమావేశం హాలు నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు మొబైల్ ఫోన్ల ు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 194 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల ు ఎంపిక చేయడం జరిగిందని, వీరం దరికి మొబైల్ ఫోన్ లు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ లకు సంబందించి మొబైల్ ఫోన్ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్ తో పెన్షన్ దారుల యొక్క ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా పెన్షన్ అందించేందుకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, సెర్ఫ్ నర్సిములు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగయ్య మృతి

**నివాళులర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**మంచాల ,ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య సోమవారం రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జంగయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండెపోటు కారణంగా మరణించిన జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య నాయకులు కావలి బుగ్గరాములు గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, ఎన్నిదుల సురేష్, ఆర్ల బీరుమల్లేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్, నూకం బాలరాజు, భాస్కర్ రైనా రాయుడు, చీమర్ల గణేష్ ఎండి అశ్రఫ్ పాల్గొన్నారు.

## సిసి రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**- మున్సిపల్ అభివృద్ధికి హామీ**



**కొత్తూరు ఆగస్టు 25,ప్రభాతవార్త :**
కొత్తూరు పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. ఇటీవల నూతనంగా వేసిన సిసి రోడ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తో కలిసి రోడ్లను పరిశీలించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాము. ప్రజల సౌకర్యాలు ప్రాధాన్యం" అని స్పష్టం చేశారు. నూతన సిసి రోడ్ల ప్రారంభం అవడంతో పట్టణ ప్రజల్లో సంతోషం నెలకొంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సన్మార్గంలో నడవాలి

**కేశంపేట సీఐ నరహరి**



**కేశంపేట ఆగస్టు 25 ప్రభాతవార్త**
విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సన్మార్గంలో నడవాలని అన్నారు కేశంపేట శ్రీ నరహరి సోమవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం యాంటీ డ్రగ్స్, యాంటీ రాగింగ్ మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు ను ఎంఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేశంపేట సీఐ నరహరి, మాట్లాడుతూ నేటి విద్యార్థులే భవిష్యత్తుకు మార్గదర్శకాలని విద్యా దశలోని క్రమశిక్షణ తో చదివి నత శిఖరాలకు చేరాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు ముఖ్యంగా నేటి యువత డ్రగ్స్, మత్తు పదార్థాలు విద్యార్థి జీవితాన్ని నాశనం నాశనం చేస్తాయి అన్నారు . మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలి. భవిష్యత్తు కోసం ఇప్పుడే జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాలలో అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్ కమిటీ, యాంటీ రాగింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడుతున్నట్లు ఎవరికైనా దృష్టికి వస్తే వెంబడే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్ ఎంఈఓ చంద్రశేఖర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకుంటే గద్దె దిగిపో : వడ్ల నందు



కోట్‌పల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ యూనుస్‌కు మెమోరండం అందజేస్తున్న వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు,

**కోట్‌పల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త;**
చేతకాని హామీలతో అమాయకపు ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, అన్నారు. ఎన్నికల వచ్చిన హామీలను నెరవేర్చాలని కోట్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు బిజెపి మండల అధ్యక్షులు శివకుమార్ పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ యూనిస్‌కు మెమోరండం అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మరియు మహిళలకు, రూ, 2500, భరోసా, అర్హులకు రూ,4 వేలు పెన్షన్, వికలాంగులకు రూ, 6 వేలు పెన్షన్ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని నిరుపేద కూలీలకు వంద రోజుల పని రూ,12 వేలు ఇస్తామని మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కడ సిగ్గుపడాలని గుర్తు చేశారు. ఎన్నికలో ఇచ్చిన హామీలలో భాగంగా 6, గ్యారెంటీలను అర్హులైన వారందరికి అందించాలి లేదంటే గద్దె దించుతామని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా వికారాబాద్‌లో ఉన్న వ్యక్తికి కుక్కకాటు వేసి ఆసుపత్రికి వెళ్తే అందుబాటులో ఇంజక్షన్లు కుడా లేని దౌర్భాగ్యం వికారాబాద్ జిల్లాలో ఉందని వికారాబాద్ జిల్లా స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఏరియాలో రోడ్లన్నీ గుంతల మాయంతో ఉండటంతో కనీసం వికారాబాద్ నుండి మోత్కుపల్లి మీదిగా వచ్చే బస్సులు నడవలేని పరిస్థితుల్లో జనాలు నరకయాతన పడుతున్న కనీసం కళ్ళు కనిపించవా అని అయన గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తేనే కుర్చీలో కూర్చోవాలి లేదంటే గద్యదిగి పోవడం మంచిదని అయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు క్రిష్ణయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిరాల రవి, ఉపాధ్యక్షులు జగదీశ్వర్, రాజు, కార్యదర్శి గజ్జల అశోక్, బూత్ అధ్యక్షులు కిసాన్ మోర్చా రవీందర్‌రెడ్డి, నవీన్, ధన్‌రెడ్డి, దత్తు ముదిరాజ్, బాల్‌రాజ్, నవాజోద్దిన్, మహేందర్ దేశ్ముఖ్, రమేష్ బాలు, పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి : సిఐ రాఘరాములు



కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో గణేష్ మండపాలపై వివిధ గ్రామాల యువకులతో మాట్లాడుతున్న ధారూర్ సిఐ రాఘురాములు,

**కోట్‌పల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త;** గ్రామాలలో మండలపాల ఏర్పాటు కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ధారూర్ సిఐ రాఘురాములు అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో స్థాఇనక ఎస్సై అధ్వర్యంలో పార్టీ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన యువకులతో గణేష్ ఉత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గణేష్ మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు శాఖ వారి అనుమతి సంబంధిత శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. గ్రామాలలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలన్నారు. అదే విధంగా గణేష్ మండపాల పోర్టల్‌లో ఆర్గనైజర్లు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు. అదే విధంగా గణపతి విగ్రహాలు రోడ్లు, బ్లాక్ చేసి పెట్టకూడదన్నారు. భారీ సౌండ్, డిజేలు పెట్టడానికి అనుమతి లేదన్నారు. విగ్రహాల దగ్గర నిమజ్జనం, అయ్యేంత వరకు ఆర్గనైజర్లు రాత్రి వేళలో మండపాల దగ్గర ఉండాలన్నారు. గణేష్ మండపాల దగ్గర ఫైర్ ప్రికాషన్స్, ఇసుక వాటర్ పెట్టుకోవాలని విగ్రహ నిమజ్జన రోడ్‌ప్లేస్ ముందుగా తెలపాలని అన్నారు. గణేష్ లడ్డు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచనలు పాటించి ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా సూచనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో స్థాఇనక ఎస్సై శైలజ, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల యువకులు, తదితరులు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల రాకతో సంబరాలు

**-పాల్గోన్న చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పామేన భీమ్‌భరత్**



**మొయినాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
ఇందిరమ్మ ఇళ్ళు పేదవారి సొంతింటి కల నేరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అను నిత్యం కృషిచేస్తుందని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి, ఎప్పటికప్పుడు నిరుపేదలకు అండగా ఉండేదుకు. నూతన మైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, నిరుపేదలకు అండగా నిలబడుతుందని చవేళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పామేన భీమ్‌భరత్ అన్నారు, మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర్మ ఇండ్లు రేషన్ కార్డులు, సన్నబియ్యం, కార్యానరకమంలో భాగంగా సోమవారం చవేళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పామేన భీమ్‌భరత్, రెడ్డిపల్లి గ్రామంలోని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యాదర్శి దయానంద్ గౌడ్ ఆహానం మేరకు మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య తో కలిసి, మండల అధ్యక్షుడి అధ్యక్షతన జరిపినటువంటి పనుల జాతర కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా హజరయ్యారు, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, అందజేశారు, అనంతరం భోజన కార్యాక్రమంలో పాల్గోన్నారు, ఇందిరమ్మ ఇంటి నిర్మాన బిల్లులు వచ్చిన సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్‌లు పంచుతూ కాంగ్రెసన పార్టీ చేపట్టిన పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రజా పాలన పట్ల, హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదింటికి ఉన్న కోరతను తీర్చడానికి ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం లోలేని అద్బుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి సరైన న్యాయం దక్కలేదని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో సమన్యాయాన్ని పంచేది కేవలం ఒక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో మండల వైస్ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి, తోల్కట్ట సత్యనారాయణ, సర్దార్ నగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జైపాల్ రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు గన్నేపాగ నర్సింగ్ రావు, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, యేవజన కాంగ్రెస్ జిల్లా కార్యాదర్శి షాద్నగన్ అసెంబ్లి ఇన్చార్జీ దయానంద్ గౌడ్, కాంతిరెడ్డి, వడ్డే అంజనేయులు, కుండే అంజనేయులు, రాఘవరెడ్డి, అశోక్ శ్రీపాల్ రెడ్డి, వెంకటేస్ మాజీ సర్పంచ్ వినీత కుణాకర్, హరేంద్ర గౌడ్, కుండే నారాయణ, మాజీ ఎంపీటిసి, మోర్ర శ్రీనివాస్, సిద్దార్ధ తధితర నాయకులు పాల్గోన్నారు.

# రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి

**-ఆరు గ్యారేంటీలను వెంటనే అమలు చేయాలి**

**-బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్**



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజేపి నాయకులు

**పెద్దేముల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కోటపల్లి కాలువల పూడిక తీయించి రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యు,రమేష్ మాట్లాడుతూ ఆరు గ్యారేంటీలను ప్రజలకు వెంటనే అమలు చేసేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని అన్నారు. మండలంలోని రహదారులు దెబ్బతినడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వివిధ పనుల కోసం మండలానికి రావడానికివిద్యార్థులు, వృద్దులు, రోగులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో పరిస్తితి మరింత దారుణంగా ఉంటుందని అన్నారు. మండలంలోని ఎర్రమట్టి,సుద్ద, కంకర అక్రమ మైనింగ్‌కు సంబందించిన వాటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులనుప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మండల అధ్యక్షుడు వీరేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు సందీప్, ఎస్‌సి మోర్చా ఉపాధ్యాక్షులు భూమే నరసింహ,హరీష్ గౌడ్, యాదయ్య గౌడ్, రాంచెందర్, మండల ప్రధాన కార్యదర్శులు శివరాజ్, వెంకట్‌రాంరెడ్డి, రాజు, అనంతి, ధార్య రాధోడ్,పరిపూర్ణ, రవి, క్రిష్ణ, మహిపాల్, శేఖర్, లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## బుదేరకు బస్సు నడపండి

**మర్పల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల కేంద్రం నుండి బుదేరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మర్పల్లి నుండి బుదేర పోవాలన్న,బుదేర నుండి మర్పల్లికి రావాలన్నా ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. మెదక్ జిల్లా సదాశివపేట్,జహిరాబాద్‌కు పోవాలంటే కనిసం బుదేర వరకు వెల్లావలసి వసుంది. ఈరూటులో ఒక్కబస్సు ఒక్క బస్సు కూడా లేకపోవడంతో ప్రైవేటు వాహనాలే ప్రయాణికులకు దిక్కుగా మారుతున్నాయి. అదను చూసిన ప్రైవేటు వాహన దారులు 14 కిలో మీటర్లకు 40 రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మర్పల్లికి,బుదేరకు ఆర్టీసీ బస్సు నడిపి తమ ఇబ్బందులను తీర్చాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

## చంద్రదనలో యాదవ సంఘం ఎన్నిక

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోనిచంద్రదన గ్రామంలో సోమవారం నాడు యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు నిదురం యాదయ్య ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షుడు మారమోని శ్రీను నూతన అధ్యక్షుడు నీ దూరం చెన్నయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ యాదవ కులస్తుల హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిటీని అభినందించారు. కమిటీ ఉపాధ్యక్షుడు కొమురయ్య ప్రధాన కార్యదర్శి ఇటామున్ని చెన్నయ్య కార్యదర్శి వనం నరసింహ కటికల రాజు చెన్నయ్య రాజు ఆవుల రాజయ్య గణేష్ అశోక్ అజయ్ చెన్నయ్య శేఖర్ రాజు యాదయ్య చెన్నయ్య నరేష్ మల్లేశం మల్లయ్య గణేషు యాదయ్య మల్లేషు కిట్టు శ్రీకాంత్ చందు మల్లేష్ బిచ్చమయ్య జంగయ్య శేఖర్ అజయ్ అంజయ్య శేఖర్ మల్లేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఋణమూఫీ అమలు చేయాలని విజ్ఞప్తి



ప్రజావాణిలో ఏసీ రాధికాగుప్తకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రకటించిన రైతు ఋణమాఫీ ఫథకాన్ని అమలు చేయాలని రైతు ఋణమాఫీ సాధన సమితి డిమాండ్ చేసింది. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ నుంచి సోమవారం రైతులు ట్రాక్టర్లలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో పంట ఋణాలు పొందిన 1,189 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఋణమాఫీ అమలు కాకపోవడంతో ఆందోళనకు దిగారు. ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం నుంచి ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్ర తినిధులు, నాయకులు, రైతులు ట్రాక్టర్లలో బయలుదేరి కలెక్టరేట్‌కు గేటు వద్ద వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. జైజవాన్, జైకిసాన్ అంటూ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తాను కలిసి ఆమెకు ఋణమాఫీ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. సొసైటీ రైతులకు ఋణమాఫీ అమలు చేసి న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు జిల్లాల పోచిరెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్ కంట్లం చెన్నప్ప, మాజీ ఉపసర్పంచులు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, ఉప్పు లింగేశ్వరరావు, బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, వేముల మహే శ్వర్‌గౌడ్, చిలుగూరి ఆనంద్, బిజెపి మున్సిపల్ ప్రధానకార్యదర్శి చెల్లక శ్రీధర్, నాయకులు రైతులు బొక్క కృష్ణారెడ్డి, పడమటి ప్రతాపరెడ్డి, చింతల గోపాల్‌రెడ్డి, అల్వా వీరారెడ్డి, ఎర్రోళ్ల మురళీకృష్ణ, కట్ట మదుసూ ధన్‌రెడ్డి, అర్ద బుచ్చిరెడ్డి, బిరెడ్డి రవీందర్‌రెడ్డి, దొంతులపల్లి వీరారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలి

**.. మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు అంజయ్య**



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

**పెద్దేముల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
రేషన్ డీలర్ల కమీషన్‌ను వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల కమీషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలల వారిగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జూన్ జులై,ఆగస్టు మూడు నెలల బియ్యం ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రేషన్ డీలర్ల సమస్యలనుదృష్టిలో ఉంచుకొని పాత పద్దతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమీషన్‌ను ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ వెంకటేస్ ప్రసాద్‌కు అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీలర్లు నర్సిములు, శ్రీనివాస్, రాందాసు, ముస్తఫా, నందు, చందు, ప్రవీన్, భీంలా, రాచయ్య, భారతమ్మ, ఆషం,రుద్రారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ టిపిఓ రాధాకృష్ణారెడ్డిపై ప్రజావాణిలో ఫిర్యాదు



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి నరేష్

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :**
మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలల్లో జరుగుతున్న పార్కు స్థలాల కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన నాయకులకు మతి స్థిమితం లేదని, వార్త రాసిన రిపోర్టుకు తెలివి లేదని దుర్భాషలాడిన టీపీఓ రాధాకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్ సోమవారం ఫిర్యాదు చేశారు. మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీల పరిధిలోని పార్కు స్థలాలను కొంతమంది కబ్జా చేసి, ఆ స్థలంలో విచ్చల విడిగా భవణాలను కడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ నిర్మాణాలకు హెచ్ఎండీఏ, మున్సిపాలిటీల అనుమతి లేకుండా ఐదారు అంతస్థులను అక్రమంగా నిర్మిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, నాయకులు అధికారులకు ఫిర్యాదు చేస్తే వారికి మతి స్థిమితం లేదని, వార్తలు ప్రచురించిన వారికి తెలివి లేదని టీపీఓ రాధాకృష్ణారెడ్డి పేర్కొంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వాఖ్యలు చేసిన టీపీఓ పై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుని, సస్పెండ్ చేయాలని కోరాడు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని గాయత్రి కళాశాలలో నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లా మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడుగా మన్నె ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బొబ్బర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, కిరణ్, సహాయ కార్యదర్శులుగా నర్సింగరావు, ఆది, నాగరాజు. కోశాధికారిగా చైతన్య రెడ్డి, కమిటీ సభ్యులుగా బాలకిరణ్, రాజ్ కుమార్, బ్రహ్మాజీ, ఆంజనేయులు, అనూష, అక్షయతో పాటు 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
తాండూరు మండలం గోనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం గ్రామంలో పార్వతమ్మ, వితలమ్మ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## తండ్రిని చంపిన కసాయి కొడుకుకి రిమాండ్

**మొయినాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
కన్నతండ్రిని కొట్టిచంపిన కసాయి కొడుకును రిమాండ్‌కు తరలించిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, సిఐ.పవన్‌కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల6వ తేదిన ఉదయం సుమారు8:30 గంటలకు మృతుడు అజ్జుఖాన్ (50) తండ్రి,కీర్తిశేషులు మహమ్మద్ జాఫర్‌ఖాన్, వృత్తి కూలీ, మరియు కోంత మంది కలిసి మూర్తుజాగుడ ఎస్.సీ కమ్యూనిటి హాల్ సమీపంలో కూర్చున్నారు, ఆ సమయంలో మృతుడు మద్యం మత్తులో ఉండగా, ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన ఒక్కరు వెల్లి, డబ్బుతీసుకోని పనికి ఎందుకు రావడంలేదని, అదే సమయంలో మృతుడి భార్య కూడ ఆదే సమయంలో వచ్చి మృతుడిని ప్రశ్నించింది, ఈ సంఘటనను గమనించిన మృతుడి కోడుకు అజీంఖాన్(29) తండ్రి మృతుడు అజ్జుఖాన్, అక్కడకు వచ్చి వీడు రోజు మద్యం తాగి పనులు చేయకుండా అందరితో గోడవలు పడుతూ నిర్లక్ష్యం చేస్తున్నాడని వీడిని చంపితే సమస్య తీరుతుందని అన్నారు, అనంతరం అతను ప్రక్కన గల వ్యక్తి వద్ద గల వాకింగ్ స్టిక్‌ను లాక్కొని తన తండ్రి మృతుడి తలపై ఇతర శరీరాభాగాల్లో విచ్చక్షణా రహితంగా కొట్టగా మృతుడు అజ్జుఖాన్ కి తీవ్ర తల గాయాలు మృతిని భార్య మరియు వారి కుటుంబ సభ్యులు కలిపి భాస్కర్ హాసుపత్రికి తరలించారు, మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పోందుతు ఈ నెల 14 నాడు అర్ధరాత్రి మృతి చెందాదు, ఇట్టి విషయంలో మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నేరస్తుడు మహమ్మద్ అజీమ్‌ఖాన్ ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ నిమిత్త కోర్టుకి తరలించారు,

## మహ్మద్ ఓమర్ ఖాన్‌పై రౌడి షీట్

**చేవెళ్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త**
మహ్మద్ ఓమర్ ఖాన్‌పై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో రౌడి షీట్ ఓపన్ చేశామని చేవెళ్ల పోలీసులు తెలిపారు. మహ్మద్ ఓమర్ ఖాన్ పలు కెసులల్లో నిందితుడుగా ఉన్నాడని తెలిపారు. తప్పుడు ధృవపత్రాలు సృష్టించి తంగడ్‌పల్లి రెవెన్యూ పరిధిలోని ఎకరాల 14.25 గుంటల భూమిని ఇతరులతో కలిసి మహ్మద్ ఓమర్ ఖాన్ అట్టి భూమిని కాజేశారని తెలిపారు. మహ్మద్ ఓమర్ ఖాన్‌పై చన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌లో 8, మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో 3 చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో 1 కేసులున్నాయని తెలిపారు. వికారాబాద్ జిల్లా గంగారంకు చేందిన మహ్మద్ రహీంఖాన్ పిర్యాదు మెరకు గతంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో భూ అక్రమ కెసును నమోదు చేశారు. రాజేంద్రనగర్ కింగ్ కాలనీకి చేందిన మహ్మద్ ఓమర్ ఖాన్‌తన పోలంను కాజేసేందుకు తప్పుడు ధృవపత్రాలు సృష్టించారని మహ్మద్ రహీంఖాన్ పిర్యాదు చేశారు. మహ్మద్ ఓమర్ ఖాన్ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు పలు ఇల్లిగల్ కార్యకలాపాలకు పాల్పడుం డటంతో రౌడి షీట్ ఓపన్ చేశామని పోలీసులు తెలిపారు. మహ్మద్ ఓమర్ ఖాన్ తనపై తరచు దాడి చేస్తుంటాడని, తనకు రక్షణ కల్పించాలని మహ్మద్ రహీంఖాన్ కోరారు.

## వినాయకుడి పూజలకు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం



అన్నోజిగూడ సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేవినాయక చవితి మొదటి పూజకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో సూర్యయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే వినాయక చవితి విగ్రహా ప్రతిష్టా పూజకు రావాలని కోరుతూ పలువురు ప్రజాప్రతినిధులను అసోసియేషన్ సభ్యులు సోమవారం కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసినట్లు తెలిపారు. సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 వ తేదిన వినాయకుడి విగ్రహా ప్రతిష్టాపన మొదటి పూజకు రావాల్సిందిగా మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌ను స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలను ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించిన వారిలో సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బద్దం జగన్మోహన్‌రెడ్డి, బాత్కుల శ్రీకాంత్ గౌడ్, లోకేశ్ రెడ్డి, యాంజాల శివ, అల్వాల శాండీ, దర్పబోయిన విశ్వ ముదిరాజ్ తదితరులున్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడదాం

**బిజెవైఎం జిల్లా అధికారం ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ**



**కేశంపేట ఆగస్టు 25 ప్రభాతవార్త**
మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని చేయని, రసాయనాలు కలవని మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని బీజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ అన్నారు. బుధవారం కేశంపేట మండల కేంద్రంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గత 5 సంవత్సరాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కేశంపేట మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని కాపాడలంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు వాడకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం తగ్గి, పర్యావరణానికి హాని జరగదని అన్నారు.కాబట్టి సంప్రదాయానికి అనుగుణంగా, పర్యావరణ హితంగా వినాయక చవితిని జరుపుకోవడానికి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శివాజీ అన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా, ప్రకృతిలో భాగమైన రీసైక్లింగ్ పద్ధతులను పాటించినట్లు అవుతుందన్నారు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి ఇలాంటి పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని శివాజీ అన్నారు. అనంతరం గ్రామంలో చిన్నారులకు తయారుచేసిన విగ్రహాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారిగణేష్.నక్క గోపాల్.ప్రవీణ్ రెడ్డి. దాసరి యాదయ్య.మహేష్.శ్రీకాంత్ రెడ్డి.రోయ్యల ఆంజనేయులు, జులపల్లి అనసూయమ్మ ముదిరాజ్, చిన్నారులు, యువత,తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : మాజీ ఎమ్మెల్యే



ప్రతాప సింగారం జడ్పీ పాఠశాలలో సైన్స్‌ల్యాబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, డీసీపీ పద్మజ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ ప్రతాప సింగారం జడ్పీ పాఠశాలలో సోమవారం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ భవంతులను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ జడ్పీ చైర్మన్ ఎం. శరత్ చంద్రారెడ్డి, డీసీపీ పద్మజ రెడ్డి, ఏసీపీ చక్రపాణిలు హాజరయ్యారు. అధునాతన పరికరాలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లను ప్రారంభించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో ప్రథమ శ్రేణిలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా డీసీపీ పద్మజా రెడ్డికి పాఠశాల అధ్యాపకులు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, మౌలాలి, సైదులు గ్రామ నాయకులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన చంద్రశేఖర్ రెడ్డి

**యాచారం,ఆగస్టు25, ప్రభాతవార్త..**
యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాములు అనారోగ్యంతో బాధపడుతున్నడు బంధు మిత్రులు విషయాన్ని బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి తన వంతుగా కొమ్ము రాములు కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అత్యవసరంలో సేవలు విద్యార్థులు చదువు కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కొమ్ము సురేష్ , ఐ ఎన్ టి యు సి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కమ్మలపల్లి ప్రభాస్,చౌదర్ పల్లి గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమీర్పేట బుగ్గ రాములు . యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము ప్రదీప్, కొమ్ము అరుణ్, సయ్యద్ రఫ్షాన్, అరుంధతి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన కుంగ్‌ఫూ విద్యార్థులు



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, మాస్టర్లు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 25, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలం లోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుంగ్ ఫూ కరాటే పోటిల్లో తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్‌స్టేడియంలో నిర్వహించిన బ్రుస్‌లీ జీత్ కొండు కుంగ్ ఫూ ఆకాడమి నాలుగవ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన హర్షవర్ధన్‌గౌడ్ కటాస్ అండర్ 14విభాగంలో రెండవ స్థాయి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థి హర్షవర్ధన్‌గౌడ్‌ను ఉపాధ్యాయులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో వెణుకుమార్, సంగీత, రవికుమార్, మాస్టన్ అంజి, గిరి, జిల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**-ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి**

**యాచారం,ఆగస్టు 25, ప్రభాతవార్త :**
పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో రూ 3లక్షల 50 వేల ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్ కన్న ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం కంటే నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్పిటల్ లకు నిధులు అధికంగా మంజూరు చేసి పేద ప్రజలకు ఎంతోమంది ప్రాణాలను కాపాడిన గణత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితమే అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను చుట్టుముట్టు గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సూపరెంట్ ఏ నవీన్ కుమార్, వైద్యులు డాక్టర్ టి ప్రియాంక, కె మృదుల, డాక్టర్ లలిత, ఏఎన్ఎం భారతమ్మ, ఆంగోత్ స్వామి, డీఈవో వెంకటేష్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,



స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రారంభిస్తున్న ఎంపీ ఎమ్మెల్యే స్థానిక నాయకులు

బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మోటి శ్రీశైలం, లక్ష్మీపతి గౌడ్, లిక్కి రాజిరెడ్డి రమావత్ శ్రీను నాయక్, ఆంగోత్ వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, ఉప్పల్ భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, గౌరారం వెంకటరెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్, పాశం జయప్రకాష్, లిక్కి సుధాకర్ రెడ్డి, నేర్రె శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక శోభయాత్ర భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : సిఐ వెంకట్

**నవాబుపేట ఆగస్టు 25,ప్రభాతవార్త :**
వినాయక చవితి సందర్భంగా మండపాల్లో వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోమిన్‌పేట సిఐ వెంకట్ హజరై మాట్లాడారు. ఎంతో పవిత్రమైన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధతలతో, శాంతియుతంగా జరుపుకుని పర్వదినం ఉదాంతాన్ని భక్తితో చాటలని పిలుపు నిచ్చారు. వినాయకుల విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసి న్యితం పవిత్రంగా ఆరాధించాలని సూచించారు. మొక్కుబడిగా కాకుండా భక్తితో పూజలు చేయాలని అన్నారు. హిందువుల ఐక్యతను చాటడానికి నాడు గంగాధర తిలక్ ఆధ్వర్యంలో పురుడు పోసుకున్న వినాయక శోభయాత్ర నేడు ప్రధాన భక్తి భావాన్ని చాటే అరుదైన వేడుకగా మారిందని ఇది శుభసూచకమని అన్నారు. ఇదేస్ఫూర్తితో కొనసాగించాలన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని భావించే వారు పోలీసులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పోర్టల్‌లో సమాచారం కోసం నమోదు చేసుకోవాలని చెప్పారు. శోభయాత్రను అందరు తిలకించి పూజలు చేసేవిధంగా యాత్రను కనులారా తిలకించే విధంగా సమయానుకూలంగా ప్రారంభించాలని అన్నారు. చీకటి పడ్డాక యాత్ర నిర్వహన అన్ని విధాలుగా ఇబ్బందికరమేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సందర్భంను బట్టి ఆయా ఉత్సవాలను నిర్వహించే విధంగా వినాయకుడికి చేయాల్సిన పూజనియమాలను అనుసరించి ఏలాంటి మత్తుకు చోటులేకుండా భక్తితో నిర్వహించాలని




శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకట్

అన్నారు. ఈ సందర్భంగా కొందరు మాట్లాడుతూ నిమజ్జనం రోజు మద్యం విక్రయాలను నిలిపివేయాలని కోరారు. అదేవిధంగా ఆయా గ్రామల్లో నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాలను కూడా బంద్ చేయాలని కోరారు. అందుకు సిఐ స్పందిస్తూ సంబంధిత ఎక్సైజ్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోనున్నట్లు హామి ఇచ్చారు. శోభయాత్రలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్వీయ రక్షణగా పోలీసులకు సహయకారంగా వాలీంటర్లుగా కొందరు వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పుండ్లిక్, నాయకులు జగన్, శివరాజు, జాన్, తలారి శేఖర్, పోలీసు సిబ్బంది, ఆయా గ్రామల యువకులు తిదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి సమర్థవంత పాలనతో ప్రగతి పథంలో తెలంగాణ

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, ఆగస్టు25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అరవై ఏళ్ళ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలం లోనే సంక్షేమం, అభివృద్ధి పనులతో ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో సోమవారం పలు ప్రభుత్వ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి పాల్గొన్నారు. మంగళపల్లి గ్రామంతోపాటు చెన్నకేశవ కాలనీలో 12లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన రెండు అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మా,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డిలతో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం మంగళపల్లి గ్రామంలో మంగళపల్లి-చెన్నారం ప్రధాన రహదారిపై రూ. 50లక్షలతో నిర్మించిన నూతన వంతెనను అధికారులు, అధికార పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈమేరకు కసిరెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కారు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళుగా సిద్దాంతంతో ముందుకు తీసుకుపోతున్నారని కొనియాడారు. రహదారులు అభివృద్ధి సాధిస్తేనే మారుమూల గ్రామాలు ప్రగతి సాధిస్తాయనే రేవంత్‌రెడ్డి సర్కారు రహదారుల నిర్మాణాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కల్వకుర్తి ప్రాంత నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 600కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన ఉదహరించారు.



మంగళపల్లి-చెన్నారం వాగు వంతెనను ప్రారంభించి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ అసమర్థపాలనతో తెలంగాణ ఆశించినంత అభివృద్ధి సాధించలేకపోయిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు డిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ అభిలాష్, అంగన్‌వాడీ సీడీపిఓ , అధికార పార్టీ నాయకులు మాజీ వైస్‌ఎంపిపి జక్కు అనంతరెడ్డి, యాట నర్సింహ్మా, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, బిచ్య నాయక్, గుర్రం కేశవులు, తెల్గమళ్ళజగన్, వస్పుల మానయ్య, వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్, విజయ్, నారాయణరెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీని అమలు చేసి తీరాలి : బిజెపి

**-కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలి**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి**
**-కలెక్టరేట్ వద్ద రైతునాయకులు నిరసన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలని, రైతులకు హామీ ఇచ్చిన విధంగా రైతులందరికి రుణమాఫీని అమలు చేసి తీరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు రుణమాఫీ అమలు చేస్తామని ఏడాదిన్నర దాటినా రైతులందరికి రుణమాఫీ కాలేదని నిరసన తెలుపుతూ ఆయనతో పాటు పలువురు రైతు నాయకులు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. జై జవాన్ జైకిసాన్ అంటూ రైతు రుణమాఫీ సాధన సమితి ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం ఆధ్వర్యంలో రైతు నాయకులు ఆందోళనకు దిగారు. జిల్లాలోని ఘట్‌కేసర్ నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లతో ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు రైతులు ర్యాలీగ చేరుకుని కలెక్టరేట్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి రైతులందరికి రుణమాఫీ చేశారని చెబుతున్నారని, మరీ ఘట్‌కేసర్ మండలంలోని రైతుసేవా సహకార సంఘం పరిధిలో 1189మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ విషయంపై పలుసార్లు సంఘం చైర్మన్‌ను, ఎండిని అడిగితే అర్హులైన జాబితాను ప్రభుత్వానికి పంపామని, త్వరలో రుణమాఫీ జరుగుతుందని చెబుతున్నారని, పలుసార్లు అడిగితే నిధులు విడుదల కాలేదని కాగానే



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు రుణమాఫీని అమలు చేసి తీరాలని డిమాండ్ చేస్తూ బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి,పాల్గొన్న రైతు నాయకుల దృశ్యం

చేస్తామని చెబుతున్నారని నెలలుగా ఎదురుచూస్తూ వస్తున్నామన్నారు. ప్రభుత్వం మాటలతో కాలం గడుపుతుందని దీన్ని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్‌కు ట్రాక్టర్లతో రైతులు విచ్చేసి నిరసనలు తెలుపటం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరావటానికి కలెక్టరేట్‌కు ట్రాక్టర్లలో ర్యాలీగ చేరుకోవటం జరిగిందన్నారు. కలెక్టరేట్ వద్ద పోలీసులు అడ్డుకోవటంతో ఆయన ఇదేమి ప్రభుత్వమని రైతుల సమస్యల గురించి ధర్నా చేయవద్దా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాధికగుప్తాను కలిసి వినతిపత్రంను అందజేసి రుణమాఫీని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు ఘట్‌కేసర్ ఉమ్మడి మండల రైతు నాయకులు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

**-డీజేలకు ఎట్టి పరిస్థితులలో అనుమతులు ఇచ్చెదే లేదు**
**-తాండూరు రూరల్ సిఐ నగేష్**

**పెద్దేముల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
పండుగలను శాంతియుతంగా, సామరస్యపూర్వక వాతవరణంలో జరుపుకోవాలని తాండూరు రూరల్ సిఐ నగేష్ అన్నారు.గణేష్ నవరాత్రులు, మిలాద్ ఉన్ నబి పండుగల దృష్ట్యా సోమవారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నగేష్ మాట్లాడుతూ ట్రాపిక్‌కు అంతరాయం కలుగకుండా మండపాల ఏర్పాటుకు తప్పనిసరి అనుమతులు తీసుకోవాలని అన్నారు.కులమతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలను భక్తిభావంతో శాంతియుతంగా జరుపుకోవాలని, అందుకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. డీజేలకు ఎట్టిపరిస్థితులలో అనుమతులులేవని,అధిక శబ్దాలతో కూడిన




మాట్లాడుతున్న సిఐ నగేష్

న బాక్సులు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్‌వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్, ఎస్ఐ వేణుకుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్‌గుప్తా, మండల బిజేపిపార్టీ అధ్యక్షుడు వీరేశం, తట్టెపల్లి పీఏసిఎస్ వైస్ చైర్మెన్ అంజయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్, నాయకులు నారాయన్‌గౌడ్, నర్సిములు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్లాట్లు కోల్పోయిన యాజమానులకు నష్ట పరిహారం అందలేదు

**-తమకు న్యాయం చేయాలని ఆర్డీఓకు వినతి**



ఆర్డిఓ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పిర్యాదు చేస్తున్న ప్లాట్ల యాజమానులు

**చేవేళ్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త**
హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రం మీదుగా వెళ్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోయిన యాజమానులకు నష్టపరిహారం అందలేదని భాదితులు పిర్యాదు చేశారు. సోమవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణిలో తమకు న్యాయం చేయలని విన్నవించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వేనంబర్ 89,90లల్లో 2016 సంవత్సరంలో లక్ష్మీనగర్ పేరిట వెంచర్ చేసి ప్లాట్లుగా విక్రయించారని తెలిపారు.2018లో బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని, తాము కోనుగోలు చేసిన ప్లాట్లు బైపాల్ రోడ్డులో పోతుందని, మార్కింగ్ చేశారని, తమకు మాత్రం ఏలాంటి నష్టపరిహారం అందించకుండా ప్లాట్లను తీసుకున్నారని పెర్కోన్నారు. తమకు నష్టపరిహారం అందించాలని గత 8 సంవత్సరాలుగా తిరుగుతున్నామని, మార్కెట్ రెట్ ప్రకారం తమకు నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్లాట్ల యాజమానులు భూపాల్‌రెడ్డి,బస్వరాజ్,సందీప్‌కుమార్, వెణు,సుదర్శన్‌రెడ్డి, శివకుమార్, రాజేందర్‌రెడ్డి, గోవర్దన్,సుదర్శన్‌రెడ్డి,ప్రతాప్‌రెడ్డి,లక్ష్మణ్,ఫర్వాన్,జంగారెడ్డి పాల్గోన్నారు.

### క్షయ వ్యాధి పూర్తిగా నయమౌతుంది : మండల వైద్యాధికారి మేఘన

**కోట్‌పల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త;**
క్షయ వ్యాధి పూర్తిగా నయమైతుందని మండల వైద్యాధికారి మేఘన అన్నారు. సోమవారం కోట్‌పల్లి మండలంలోని కోట్‌పల్లి, అన్నాసాగర్, ఇందోల్, ఒగ్లాపూర్, గ్రామాలల్లో టి.బి ముక్త్ భారత్ అభియాన్ పై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు



కోట్‌పల్లి మండల కేంద్రంలో టి.బి యుక్త్ అభియాన్ ద్వారా వైద్య పరీక్షలో పాల్గోన్న మండల వైద్యాధికారి మేఘన,

నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. క్షయ వ్యాధి పూర్తిగా నిర్మూలించే నిమిత్తం ప్రభుతవం టి.బి, ముక్త్ భారత్ అభియాన్ ద్వారా 85, మందికి వైద్య పరీక్షలు చేయగా ఇందులో 28,మందికి శాంపిల్స్ పంపియడం జరిగిందన్నారు.టి.బి. కేసుల గుర్తింపు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. మరణాలను తగ్గించడం మరియు కొత్త కేసులను నిరోధించడంలో భాగంగా 60, సంవత్సరాలు పైబడ్డ వారికి బి.ఎం.ఐ, 18, సంవత్సరాలు లోపు ఉన్నా వారికి ఘుగర్ వ్యాధిగ్రస్తులకి, ప్రోగత్రాగే వారికి అల్కహాల్ తీసుకునే వారికి కళ్లె పరీక్షలు,ఎక్స్‌రే నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తామన్నారు.రెండు వారాలపై బడి దగ్గు, జ్వరం, బరువు మరియు ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం, పడడం వంటి లక్షణాలు ఉన్న వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా కళ్లి పరీక్ష ఎక్స రే చేయించుకోవాలని అమె సూచించారు. అధునికమైన సిబి నాట్ ఆర్టిపిసిఆర్‌లతో పరీక్ష చేయించుకోవాలన్నారు. ఒకవేళ క్షయ వ్యాధి ఉన్న వారు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులు ఆశావర్కుర్లు, ఏఎన్ఎం, పర్యవేక్షణలో వాడాలని అమె సూచించారు. దింతో క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని అమె పేర్కోన్నారు,కార్యక్రమంలో యంఎల్‌ఎచ్‌పి, దివ్య, టి.బి యూనిట్ అశోక్, సిబ్బంది నరేందర్, ఖయ్యుం, రాజు, ల్యాబ్ టెక్నిషన్, నర్సింహ, ఏఎన్‌యం అపర్ణ, పాల్గోన్నారు.

## అందుబాటులో వ్యవసాయ పనిముట్లు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 25, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ నిముట్లను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి తెలిపారు. రైతులకు బ్యాటరి, పవర్ పంపులు, కల్టివేటర్లు, కేజీవిల్స్, రోటోవేర్, ట్రాక్టర్‌తో విత్తనాలు, ఎరువులు వేసే యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు ఆయన పెర్కోన్నారు. వ్యవసాయ పరికరాలు చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్‌టి, మహిళ రైతులకు 50శాతం రాయితి, ఇతరులకు 40శాతం రాయితిపై అందజేయన్నుట్లు ఆయన తెలిపారు. పనిముట్లు కావాల్సిన రైతులు తమ పట్టదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజు పోటోతో కూడి ధరకాస్తు ఫారంతో సంబందిత వ్యవసాయ అధికారులకు అందజేయాలని తెలిపారు. ట్రాక్టర్ సంబంధిత పనుముట్లు కావాల్సిన వారు లైసెన్సుతో కూడిన ధరకాస్తు చేసుకోవాలని తెలిఎపారు.

### ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో సమిష్టిగా ముందుకు సాగాలి

**ఆర్యవైశ్య బిసినెస్ లీడర్స్ సమావేశం**



సమావేశంలో పాల్గొన్న గ్రేటర్ ఆర్యవైశ్య బిసినెస్ లీడర్స్ (జీవిబిఎల్) సభ్యులు

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడానికి సమిష్టిగా ముందుకు సాగాలని జీవిబిఎల్ సీఈఓ రాజశేఖర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. మేడ్చల్ పట్టణంలో వైశ్య రత్న, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ లింగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గ్రేటర్ ఆర్యవైశ్య బిసినెస్ లీడర్స్ (జీవిబిఎల్) సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్యవైశ్యులను వ్యాపార రంగాల్లో ఇంకా అభివృద్ధి చేసేందుకు కొంపల్లి, అల్వాల్, మేడ్చల్ ప్రాంతాల్లోని ఆర్యవైశ్యులను ఒక తాటి పైకి తీసుకొచ్చి సమావేశాన్నీ ఏర్పాటు చేసిన లింగా కృష్ణమూర్తి గారిని అభినందించారు. మేడ్చల్ ప్రాంతంలో మంత్ర పేరుతో 15 రోజుల్లో ఒక చాప్టర్ ని ఏర్పాటు చేస్తామని 2026 వరకు 2 వేల మందితో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో 30 చాప్టర్ లను తయారు చేసి మరింత వ్యాపారాల్లో ఆర్యవైశ్యులను ప్రోత్సాహించడమే జీవిబిల్ లక్ష్యమని అన్నారు. అనంతరం లింగా కృష్ణమూర్తిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తడిశెట్టి క్రాంతి కుమార్,బజ్జూరి సంతోష్ లతో పాటు మేడ్చల్ మరియు కొంపల్లి అల్వాల్ ప్రాంతాల ఆర్యవైశ్య వ్యాపారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు అమలయ్యేవరకు పోరాడదాం..

**- ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు పూర్తి మద్దతు**
**- బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**

**తాండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌లు అమలు అయ్యేవరకు పోరాడుదామని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాజ్‌కుమార్.

రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌లు సాధనే లక్ష్యంగా సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు తాండూరు నుండి జాతీయ కార్య వర్గ సభ్యులు రాజ్‌కుమార్, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్ ఆధ్వ ర్యంలో పలువురు బిసి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మా ట్లాడుతూ.. బిసిలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు అమలు.. సామాజిక న్యాయానికి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 246కింద తన అధికారాలను వినియోగించుకొని అసెంబ్లీలో చట్టం అమలు చేయాలని రాష్ట్రంలోని 14బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి బిల్లుకై 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.